
Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.12.20.3
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:12(1), December: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2022
Publication Date:10th January 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


# Morality in Telugu Stories

# తెలుగు కథ – ఆదర్శ విలువలు


**Dr. Bashetty Latha**
Lecturer in Telugu
Kurnool. A.P.
Cell : 96662 41858
bashetty.latha2@gmail.com


సాహిత్యం అంటే సహితస్యహితం అని విగ్రహవాక్యం కలదు. అంటే మంచితో కూడియున్నది సాహిత్యం అని అర్థం కలదు. సాహిత్య ప్రయోజనం రసానందం అయినప్పటికీ దాని పరమ ప్రయోజనం మాత్రం సామాజిక సందేశమే.

నాడు–నేడు మనిషి నిరాశా నిస్పృహల్లో కూరుకున్న ప్రతీసారి వెన్నుతట్టి భరోసా ఇచ్చే ఆత్మవిశ్వాసం ఔషధం – "సాహిత్యం".

ముఖ్యంగా నేటి ఆధునికయుగం, వైజ్ఞానికయుగం ఎన్నెన్నో అద్భుతాలకు నాంది పలుకుతుంది. మానవుడు నిరంతర అన్వేషియై తన మేధోశక్తిని ఎన్నో అద్భుతాలకు, వింతలకు పుట్టినిల్లు చేస్తున్నాడు. తన నిరంతర పరిశోధనా జీవితంలో తనను తాను మరిచి, మరమనిషిలా తయారైపోతున్నాడు. ఈ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంత ముందడుగు వేస్తున్నాడో మానవీయ విలువలను పాటించటంలో అంత వెనుకడుగు వేస్తున్నాడు.

"ధనమూలమిదం జగత్" ధనమేరా అన్నిటికీ మూలం.

Money makes anything,
Money make everything.

అనిన భ్రమలో మునిగి నడుస్తోంది ప్రపంచం. కానీ మన పెద్దవాళ్లు చెప్పినట్లు –

**"అస్థిరం జీవనంలోకే**
**హ్యస్థిరం యౌవనం ధనమ్ ।**
**అస్థిరం దారాపుత్రాద్యాః**
**ధర్మకీర్తి ద్వయం స్థిరమ్"॥**

ఈ జీవితం, యౌవ్వనం, ధనం, భార్యాబిడ్డలు ఏదీ, ఎవ్వరూ శాశ్వతం కాదు. మనిషి చేసే మంచిపనులు, ధర్మకార్యాలూ, వాటివల్ల సంపాదించుకున్న సత్కీర్తి – ఈ రెండే శాశ్వతమైనవి అని చెప్పిన మాటలను నేటి మనిషి అనుసరించాలి.

ప్రస్తుతం నేను ఎంచుకున్న అంశం 'తృప్తి' అనే కథానిక. ఈ కథ '6'వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంగా



Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.12.20.3
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:12(1), December: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2022
Publication Date:10th January 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఉన్న కథ. దీనిని కవి శ్రీ సత్యం శంకరమంచి గారు రచించారు. ఇతను 3-3-1937 నుండి 21-5-1987 మధ్యన జీవించారు. గుంటూరు జిల్లా అమరావతిలో జన్మించారు. 'అమరావతి కథలు', 'కార్తీకదీపాలు' కథాసంపుటాలు, 'రేపటిదారి', 'సీతస్వగతాలు', 'ఆఖరి ప్రేమలేఖ', 'ఎడారిలో కలువపూలు' మొదలైన నవలలు. వారపత్రికల్లో అనేక వ్యాసాలు రాశారు. 1979లో 'అమరావతి కథ'లకు రాష్ట్రసాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నాడు. 'తృప్తి' అనే కథ శంకరమంచి రాసిన అమరావతి కథలులోనిది.

**ఈ కథలోని నీతి :** సాటి మనుషుల సంతోషం కోసం పనిచేయడంలోనే నిజమైన తృప్తి, సంతోషం ఉన్నాయని ఈ కథ ద్వారా తెలుస్తుంది.

ఈ కథలో పూర్ణయ్య అనే వ్యక్తిని అందరూ 'బావగాడు' అని పిలుస్తుంటారు. ఈ బావగారు లేకపోతే సరదా, సంబరం ఏమీ ఉండవు. అందరితో చాలా చలాకీగా మాట్లాడుతూ ఉంటాడు. ఇక భోజనం తినేవాళ్ళకి వంటకాల మీద తప్ప వేరే ధ్యాస రానిచ్చేవాడు కాదు.

ఒకసారి వనసంతర్పణ పెట్టుకున్నారు. జనం అంతా మామిడితోటలో చేరి, చాపలు పరిచి ముచ్చట్లు చెప్పుకుంటున్నారు. ఈ బావగాడు ఆ జనాల మధ్యలోకి వచ్చి –

"అందరూ వినండ్రా" అని పెద్ద గావుకేక వాళ్ళ ముచ్చట్లకు ఫుల్‌స్టాప్ పెట్టాడు. వంటాలు ఇలా తయారు చేస్తున్నాను అని లిస్ట్ చదివాడు.

**"వంకాయ మెంతికారం పెట్టిన కూర**
**పెసరపప్పుతో చుక్కకూర**
**పొట్లకాయ పెరుగుపచ్చడి**
**అల్లం, ధనియాల చారు**
**మసాలా పప్పుచారు**
**మామిడికోరుతో పులిహోర**
**జీడిపప్పు, పచ్చకర్పూరాలతో పాయసం**
**గుమ్మడి వడియాలు, పూరమిరపకాయలు**
**అందరికీ సమ్మతమేనా"** అని అరిచాడు.

అలా అనగానే అందరి నోళ్ళల్లో నీళ్లూరాయి. అందరి కడుపుల్లో ఆకలి పెంచేశాడు.

అంతటితో ఆగలేదు. లేతవంకాయలు చూపించి మెంతికారం పెట్టి కూర వండుతున్నాను అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ తర్వాత జనం అంతా వంటల ఆలోచనల్లోనే ఉండిపోతారు.

ఇలా రకరకాల వంటకాలు చేసేశాక జనం అంతా భోంచేశారు. ఇంతకు ముందెన్నడూ ఇంత రుచికరమైన వంటలు తినలేదనుకుంటారు. విస్తళ్ళ ముందు నుండి లేవలేనంతగా తినేశారు పొట్టనిండా. అందరూ తినేశాక

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.12.20.3
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:12(1), December: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2022
Publication Date:10th January 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

వంటవాళ్లని కూర్చోబెట్టి, వాళ్ళకి కొసరి కొసరి వడ్డిస్తాడు. వాళ్ళ భోజనాలు కూడా అయిన తర్వాత అందరికంటే చివరన బావగాడు ఓ చిన్న ఆకు వేసుకొని కూర్చుంటాడు తినడానికి.

అప్పటికి కూరలన్నీ అయిపోయాయి. ఒక గంటె పప్పు, కొంచెం పచ్చడి, గుప్పెడు పులిహోర మిగిలాయి. వాటినే పెట్టుకొని తన వంకాలరుచిని మళ్ళీ మళ్ళీ పొగడుకుంటూ అందరి భోజనం తనే చేస్తున్నంత హాయిగా భోజనం చేస్తాడు. తనకేమీ మిగల్లేదనే భావన కొంచెం కూడా రాలేదు. నలుగురూ హాయిగా, తృప్తిగా, రుచిగా తిన్నారనే సంతోషమే సంతోషమే ఆ బావగాడి తాంబూలపు పెదాలపైన చిరునవ్వు చెప్పకనే చెబుతుంది.

పై కథలో బావగాడు తన తృప్తి కన్నా మిగతావాళ్ళందరి సంతోషం, సంతృప్తి కోసం చాలా కష్టపడి వంటకాలు చేయడం కన్పిస్తుంది.

ఎదుటివాళ్ళకు ఏదైనా ఇవ్వాలంటే ధనవంతుడే అవ్వాల్సిన పనిలేదు. ఎదుటివాళ్ళ తృప్తికోసం ఏదైనా చెయ్యాలి అన్న మనసున్న 'బావగాడు' నిజమైన ధనవంతుడుగా చెప్పవచ్చు.

**నీతి :** ఒకరికి ఇవ్వడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ రాదు.

ఈ నీతిని చిన్న పిల్లలకు చిన్నతనంలో అందించే ప్రయత్నం చేశాడు సత్యం శంకరమంచి కవి. ఈ చిన్న చిన్న కథలే చిన్నపిల్లలను చిన్నప్పటి నుండే నీతిమంతులుగాను, పదిమందికి సాయం చేసేవాళ్ళలాగా, నిజాయితీపరులు గాను, భావిభారత సత్పౌరులుగాను తయారు చేస్తాయి. పిల్లల్లో దాగిఉన్న ప్రజ్ఞాపాటవాలను బయకు తీస్తాయి, పదును పెడతాయి. చిన్నతనంలోనే మానవతా విలువలు బీజాలు పిల్లల్లో మొలకెత్తుతాయి.

సమాజంలో మానవతా విలువలను నిలబెట్టడంలో సామాజికాంశాలను మేల్కొల్పడంలో, సాంఘిక దురాచారాలను తరిమికొట్టడంలో తెలుగు సాహిత్యం, ముఖ్యంగా ఆధునిక సాహిత్యంలోని కథానిక ప్రక్రియ సామాజిక జీవితవాస్తవాల్ని ఆవిష్కరించండలో చాలా ముందుంటుంది. సమాజంలో ఏ వర్గంవాళ్ళనైనా అంటే చిన్నా-పెద్ద తేడా లేకుండా ఎవ్వరినైనా చైతన్యవంతం చేయగల ప్రక్రియ ఈ కథానిక అని చెప్పకపోవచ్చు.

"ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును" - అని గురజాడ చెప్పినట్లు, మనిషి తోటివాళ్ళను ప్రేమించగలిగినప్పుడే ఇతరుల సంతోషం, తృప్తి కోరినప్పుడే మంచి మానవతామూర్తిగా తయారవుతాడు నేటి సమాజానికి ఇది చాలా అవసరం అని పై కథానిక ద్వారా చక్కగా తెలుస్తుంది.

ఒకప్పుడు కుటుంబమంటే పెద్దలతో, పిల్లలతో, అక్కా, అన్నచెల్లెళ్ళతో అనురాగం, ఆప్యాయతలతో సంతోషంగా కన్పించేది కానీ ఇప్పుడు కుటుంబం అంటే "నేను - నా" అనే గీతలు గీసుకొని ఆ చక్రంలోనే నివసించే మనుషులకు ప్రక్కవాళ్ళ గురించి సమాజం గురించి ఆలోచించే సమయమే లేదు.

"తన కోసం తాను బ్రతికేవాడు మానవుడు, ఇతరుల కోసం బ్రతికేవాడు మహనీయుడు. ఒక జీవితం మరొక జీవితానికి దారి చూపాలి అని చాటిచెప్పే మహోన్నత సాంప్రదాయాలు గల దేశం మన భారతదేశం. ఆ భావాల్ని చిన్నప్పటినుండే బాలల్లో నింపాలి. ఎందుకంటే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:12(1), December: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2022
Publication Date:10th January 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.12.20.3
www.ijmer.in

**'మొక్కై వంగనిది**
**మ్రానై వంగదు'** కదా.

**"నరుడు తన్ను తాను సరిదిద్దుకున్నచో**
**జగతికెల్ల మేలు సలిపినట్లే**
**వ్యక్తి చక్కబడిన వర్ధిల్లు జగమెల్ల**
**లలితసుగుణజాల తెలుగుబాల"** ॥

అన్నట్లుగా మనిషి తనను తాను అర్థం చేసుకుంటూ మంచిగా నడుచుకోవాలి. నేడు టెక్నాలజీ, ప్రపంచీకరణ ప్రభావం వల్ల సంబంధాలు, ప్రేమానురాగాలు కన్పించడం లేదు. కానీ

**"సొంత లాభం కొంత మానుకు**
**పొరుగువాడికి తోడుపడవోయ్"**

అన్న గురజాడసూక్తిని పాటిస్తే, నిస్వార్థమైన స్నేహసంబధాలు సమాజంలో చోటు చేసుకుంటాయి. మంచి విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి సాహిత్యాన్ని మించిన సాధనం మరొకటి లేదని కచ్చితంగా చెప్పొచ్చు. ముందుగా మానవీయ విలువలను మనం పాటిస్తూ నేటి బాలల తరానికి మార్గదర్శకులుగా నిలవాలని నా ఆకాంక్ష.

**ఆధారగ్రంథాలు :**


1. '6'వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకం.
2. బాలల బొమ్మల రామాయణం – రోహిణి పబ్లికేషన్స్.
3. గురజాడ – దేశక్తిగేయం.
4. తెలుగు బాలశతకం – డా॥ గుమ్మా సాంబశివరావు.
5. తెలుగు బాలశతకం – కరుణశ్రీ .
6. గురజాడ రచనలు – కవితల సంపుటం.